తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్.

"బిల్లు తీసుకోండి – హక్కులను కాపాడుకోండి."

⚖️ వినియోగదారుల వివాదాలను ఎలా పరిష్కరించుకోవాలి?

❖ సమస్య తలెత్తినప్పుడు ముందుగా సంబంధిత వ్యాపారి/ సేవాదారునికి సమస్యను తెలియజేసి పరిష్కారం కోరడం మంచిది.

❖ పరిష్కారం లభించకపోతే, చట్టం ప్రకారం అందుబాటులో ఉన్న వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ను ఆశ్రయించవచ్చు.

🏛 వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్లు

వినియోగదారుల పరిరక్షణ చట్టం, 2019 కింద మూడు స్థాయిలలో వినియోగదారుల వివాద పరిష్కార వ్యవస్థ ఉంది:

1️⃣ జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ (District Consumer Disputes Redressal Commission) జిల్లా స్థాయిలో వినియోగదారుల ఫిర్యాదులను విచారిస్తుంది.

2️⃣ రాష్ట్ర వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ (State Consumer Disputes Redressal Commission) రాష్ట్ర స్థాయిలో నిర్దేశిత పరిధిలో ఫిర్యాదులను మరియు జిల్లా కమిషన్ల ఆదేశాలపై అప్పీళ్లను విచారిస్తుంది.

3️⃣ జాతీయ వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ National Consumer Disputes Redressal Commission (NCDRC) జాతీయ స్థాయిలో చట్టం నిర్దేశించిన పరిధిలో వినియోగదారుల వివాదాలను మరియు అప్పీళ్లను పరిష్కరిస్తుంది.

ఆన్లైన్లో కూడా ఫిర్యాదు చేయవచ్చు

వినియోగదారులకు తమ ఫిర్యాదులను ఆన్లైన్ ద్వారా దాఖలు చేసుకునే అవకాశం కూడా ఉంది.

ఫిర్యాదు చేసేటప్పుడు సాధారణంగా:

📌 బిల్లు/ఇన్వాయిస్

📌 వారంటీ/గ్యారంటీ పత్రాలు

📌 చెల్లింపు రుజువులు

📌 వ్యాపారి/సేవాదారునితో జరిగిన లేఖాచారాలు

📌 ఫోటోలు లేదా ఇతర సంబంధిత ఆధారాలు

వంటి పత్రాలను భద్రపరచుకోవడం ఉపయోగకరం.

🤝 మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం

వినియోగదారుల వివాదాలను త్వరగా మరియు స్నేహపూర్వకంగా పరిష్కరించడానికి వినియోగదారుల మధ్యవర్తిత్వం ఒక ముఖ్యమైన ప్రత్యామ్నాయ మార్గం.

పక్షాలు అంగీకరించిన సందర్భాల్లో, మధ్యవర్తి సహాయంతో పరస్పర అంగీకార పరిష్కారానికి చేరుకోవచ్చు.

"వివాదం పెంచకండి – పరిష్కారం కోసం ముందడుగు వేయండి."

⚖️ న్యాయ సహాయం అవసరమైతే

అర్హత కలిగిన వినియోగదారులు ఉచిత న్యాయ సేవల కోసం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ (TSLSA), సంబంధిత జిల్లా న్యాయ సేవా సంస్థ (DLSA) లేదా *మండల/తాలూకా న్యాయ సేవా కమిటీ (TLSC)*ను సంప్రదించవచ్చు. న్యాయ సేవా సంస్థలు అర్హత ఉన్న వ్యక్తులకు న్యాయ సలహా మరియు ఉచిత న్యాయ సహాయం అందించడానికి సహాయపడతాయి.

✳️ వినియోగదారులుగా మన బాధ్యతలు

✔ కొనుగోలు ముందు ఆలోచించండి.

✔ నాణ్యత మరియు ధరను పరిశీలించండి.

✔ బిల్లు తప్పనిసరిగా తీసుకోండి.

✔ ఉత్పత్తి/సేవ నిబంధనలు చదవండి.

✔ మోసపూరిత ప్రకటనలను నమ్మవద్దు.

✔ సమస్య వస్తే ఆధారాలను భద్రపరచండి.

✔ మీ హక్కులను చట్టబద్ధంగా వినియోగించుకోండి

🌿 మన నినాదం

"మేల్కొన్న వినియోగదారు – మోసాలకు దూరం!"

"బిల్లు తీసుకోండి – హక్కులను తెలుసుకోండి – న్యాయం పొందండి."

"వినియోగదారుల హక్కుల రక్షణ – న్యాయ సమాజ నిర్మాణానికి పునాది."

ప్రజా ప్రయోజనార్థం

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ,

న్యాయ సేవా సదన్, 1వ & 2వ అంతస్తులు,

హైకోర్టు ప్రాంగణం, హైదరాబాద్ -500066.

టోల్ ఫ్రీ నెం : 15100